# నిఘా
కలం నిఘా
తెలుగు దినపత్రిక
WWW.KALAMNIGHA.COM
హైదరాబాద్ : గురువారం 15 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 132, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


### కాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో
## కెప్టెన్ వీర మరణం
**నలుగురు ఉగ్రవాదుల హతం**



**శ్రీనగర్ ఆగస్ట్ 14(నిఘా న్యూస్)** స్వాతంత్య్ర దినోత్సవానికి ఒక రోజు ముందు జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సమయంలో భారత సైన్యానికి చెందిన 48 నేషనల్ రైఫిల్స్‌కు చెందిన ఒక కెప్టెన్ వీరమరణం -వివరాలు2లో

### అన్న క్యాంటీన్‌కు
## కోటి విరాళం
**మంత్రి నారాయణకు భువనేశ్వరి చెక్కు అందజేత** 2

### తెలంగాణలో...
# ఇన్వెస్టర్ టాస్క్ ఫోర్స్
## పెట్టుబడుల రక్షణకు ప్రభుత్వం గ్యారంటీ

*పెట్టుబడులకు అనువైన నగరం హైదరాబాద్*

**తెలంగాణను ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మార్చాలనేది ఆకాంక్ష**




**రాష్ట్రానికి 31,500 కోట్ల పెట్టుబడులు 30,750 ఉద్యోగాలు**

- భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రానికి మూడు రింగ్ రోడ్డులు
- మొదటి రింగ్ కోర్ అర్బన్ ఏరియా, రెండోది సెమీ-అర్బన్ ఏరియా, మూడోది రీజనల్ రింగ్ రోడ్డు
- తెలంగాణలో పెట్టుబడులకు విదేశీ కంపెనీల ఆసక్తి
- కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ ఆగస్ట్ 14 (నిఘా న్యూస్)** ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనువైన నగరమని అన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని సీఎం హామీనిచ్చారు. హైదరాబాద్ లాంటి విశ్వనగరానికి సాటి, పోటీనివ్వగల నగరాలు ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో లేవని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పోటీ పడుతోంది ఏపీ, కర్నాటక, తమిళనాడుతో కాదని, ప్రపంచంతో పోటీ పడుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే పది సంవత్సరాల్లో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా -వివరాలు2లో



### ఎమ్మెల్సీల నియామకాన్ని...
## అడ్డుకోలేమన్న సుప్రీం
**కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకానికి లైన్ క్లియర్**

**హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం**

**న్యూఢిల్లీ ఆగస్ట్ 14(నిఘా న్యూస్)** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి ల్కైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అవిరీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరోవైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్లు కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి ల్కైన్ క్లీయర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును -వివరాలు2లో

### ప్రజా పాలన అంటే...
## ప్రాణాలతో చెలగాటమా?



**కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు మాజీమంత్రి కేటీఆర్ ఘాటు విమర్శలు** 2

## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ



**కేకే రాజీనామాతో రాజ్యసభ స్థానం ఖాళీ**

**తెలంగాణ నుంచి పోటీకి కాంగ్రెస్ ఖరారు**

**న్యూఢిల్లీ ఆగస్ట్ 14(నిఘా న్యూస్)** తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. కె.కేశవరావు రాజీనామాతో తెలంగాణలో రాజ్యసభ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘంఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, -వివరాలు2లో

### కర్నూలులో
## టీడీపీ నేత హత్య
**కళ్లల్లో కారం చల్లి హతమార్చిన దుండగులు**

**కర్నూలు ఆగస్ట్ 14(నిఘా న్యూస్)** జిల్లాలో తెదేపా నేత దారుణహత్యకు గురయ్యారు. పత్తికొండ మండలం హెూసూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. తెదేపా నేత వాకిటి శ్రీనివాసులు (45) బుధవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లగా దుండగులు ఆయన కళ్లలో కారం చల్లి దారుణంగా హతమార్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ జయన్న ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు. తెదేపా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కూడా మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. హత్య ఘటనకు దారితీసిన పరిస్థితులను డీఎస్పీతో మాట్లాడారు. నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని -వివరాలు2లో



### 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై
## సోలార్ ప్యానెళ్లు
**ఎన్టీపిసితో ఏపీ ప్రభుత్వం ఒప్పందం.. చంద్రబాబు సమక్షంలో ఎంఓయు**

**అమరావతి ఆగస్ట్ 14(నిఘా న్యూస్)** ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మెగావాట్ల సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ- ఏపీ నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు వీలుగా సంస్థల మధ్య ఒప్పందం చేసుకున్నాయి. 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్ అమర్చాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సౌర విద్యుత్ ఉత్పత్తి చేయటంతో పాటు పొల్యూషన్ తగ్గింపు దిశగా -వివరాలు2లో






### ఢిల్లీలోకి చొరబడ్డ
## ఉగ్రవాదులు
**హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు**

**ఉగ్రమూకల హెచ్చరికలతో అప్రమత్తం**

**న్యూఢిల్లీ ఆగస్ట్ 14(నిఘా న్యూస్)** దేశ రాజధాని ఢల్లీలో భద్రతాధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్య దినోత్సవ వేడుకలకు ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎర్రకోటపై -వివరాలు2లో

### గోశామహల్‌లో
## ఆక్రమణల కూల్చివేత
**అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా**

 2

### 30 వేల కోట్ల...
## వందే భారత్ కాంట్రాక్ట్ రద్దు

 2

### ఐరాసాలో భారత
## శాశ్వత ప్రతినిధిగా హరీశ్
**భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన**

 2

# తెలంగాణలో ఇన్వెస్టర్ టాస్క్ ఫోర్స్

మొదటి పేజీ తరువాయి

మార్చాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ విస్తరణకు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చానని ఆయన అన్నారు. నగరంలో కాగ్నిజెంట్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్ లాగే కాగ్నిజెంట్ కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందిందని సీఎం అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్ గుర్తింపు పొందింది.నాలుగు వందల ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరంలో ఐటీ అభివృద్ధికి దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కృషితో పునాది పడిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆ అభివృద్ధిని కొనసాగించారని, సైబరాబాద్ సిటీ అభివృద్ధి చేశారని సీఎం రేవంత్ అన్నారు.

### తెలంగాణకు భారీగా పెట్టుబడులు

అమెరికా, దక్షిణ కొరియాలో పది రోజులు పర్యటించి, బుధవారమే హైదరాబాద్ వచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ పది రోజుల పర్యటనలో తమ బృందం అడుగు పెట్టిన ప్రతి ప్రాంతంలోనూ అపూర్వ సాదర స్వాగతం లభించిందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అమెరికా,



కొరియాలో మేం కలిసిన ప్రతి ఒక్క వ్యాపారవేత్త, కార్పోరేట్ లీడర్స్ తెలంగాణ, హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలంగా ఉన్నారని చెప్పడానికి సంతోషిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ.31,500 కోట్ల పెట్టుబడులు, 30,750కి పైగా ఉద్యోగాలు లభించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. త్వరలోనే మరిన్ని ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని ఆయన అన్నారు. పెట్టుబడులకు సంబంధించి సమావేశాల నిర్వహణ కోసం ఇన్వెస్టర్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు.

### ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు మూడు రింగ్స్

భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రానికి మూడు రింగ్స్ ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అందులో మొదటి రింగ్ కోర్ అర్బన్ ఏరియా హైదరాబాద్ రెండోది సెమీ-అర్బన్ ఏరియా.ఈ ప్రాంతంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మూడోది రీజనల్ రింగ్ రోడ్ బయట ఉన్న రూరల్ తెలంగాణ.అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో ఆసియాలోనే అత్యుత్తమ గ్రామాలను ఇక్కడ అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు. రాజకీయంగా పార్టీలతోను, వ్యక్తులతోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నా, హైదరాబాద్ ను అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ లాగే ఫోర్త్ సిటీ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నామని సీఎం ప్రకటించారు. మా చిత్తశుద్ధి ఏమిటో ఫ్యూచర్ సిటీ అభివృద్దే నిరూపిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, కాగ్నిజెంట్ సంస్థ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



## 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెళ్లు

మొదటి పేజీ తరువాయి

25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తుంది అన్నారు. 300 మెగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ. 118.27 కోట్ల మేర విద్యుత్ ఆదా అవుతుంది. 25 ఏళ్లలో రూ.2957 కోట్ల మేర ఆదా కానుంది.. దీంతో పాటు ఏడాదికి 3.41 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గుతుంది అని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లలో 85. 25 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గించగలం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

## కర్నూలులో టిడిపి నేత హత్య

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేకు శ్రీనివాసులు ప్రధాన అనుచరుడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వైకాపాకు చెందిన వారే హతమార్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీనివాసులు హత్య కేసును త్వరగా ఛేదిస్తామని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ద్వారా కేసును కొలిక్కి తెస్తామన్నారు. శ్రీనివాసులుకు గ్రామంలో ఎవరితో ఎలాంటి గొడవలు లేవని చెప్పారు. హత్య జరిగిన ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో బీర్ సీసాలు గుర్తించినట్లు తెలిపారు. తల వెనుక భాగంలో మారణాయుధాలతో బలంగా దాడి చేసి చంపారని డీఎస్పీ వివరించారు.

## ఐరాసాలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్

### భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 14(నిఘా న్యూస్) న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న రుచిరా కాంబోజ్ జూన్‌లో రిట్మైరయ్యారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ పదవిలో హరీశ్ పర్వతనేని నియామకం అనివార్యమైందని స్పష్టం చేసింది. మరికొద్ది రోజుల్లో ఆయన తన పదవి బాధ్యతలు చేపడతారని వివరించింది. ప్రస్తుతం హరీశ్ పర్వతనేని జర్మనీలో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపింది. 1990, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి హరీశ్ పర్వతనేని. 2021, నవంబర్ 6న జర్మనీలో భారత రాయబారిగా ఆయన నియమితులయ్యారు. అంతకు ముందు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఆర్థిక సంబంధాల విభాగంలో అదనపు కార్యదర్శిగా విధులు నిర్వహించారు. గత మూడు దశాబ్దాల పాటు పలు ద్వైపాక్షిక ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. అలాగే జీ 20, జీ 7, బ్రిక్స్, ఐబీఎస్ఏలో సైతం ఆయన ముఖ్య భూమిక పోషించారు. తూర్పు ఆసియాతో పాటు విదేశీ ప్రచార విభాగాల్లో కూడా పని చేశారు. భారత ఉప రాష్ట్రపతికి ఓఎస్‌డీగా, సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించారు. వివిధ దేశాల్లోని భారత రాయబార కార్యాలయంలో సైతం ఆయన వివిధ హోదాల్లో పని చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంగా హరీశ్ పర్వతనేని గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం కోల్‌కతాలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. పర్వతనేని నందితను హరీశ్ వివాహం చేసుకున్నారు. యున్కెటెడ్ నేషన్స్‌లో భారత శాశ్వత ప్రతినిధిగా పని చేసిన రుచిర కాంబోజ్, ఈ ఏడాది జూన్ 1వ తేదీన రిట్మైరయ్యారు. ఆ పదవిని చేపట్టిన తొలి భారతీయురాలిగా ఆమె ఖ్యాతిని ఆర్జించారు. 1987లో సివిల్స్‌లో టాపర్‌గా రుచిర కాంబోజ్ నిలిచారు. ఉద్యోగ పదవి విరమణ వేళ ఎక్స్ వేదికగా స్పందించిన సంగతి తెలిసిందే.

## గోశామహల్‌లో ఆక్రమణల కూల్చివేత

### అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా

హైదరాబాద్ ఆగస్టు14 (నిఘా న్యూస్) హైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాలపై బల్దియా అధికారుల కొరడా ఝులిపిస్తున్నారు. రోడ్డు, ఫుట్ పాత్ లపై నిర్మించిన అక్రమ కట్టడాలని కూల్చివేస్తున్నారు. గోశామహల్ నియోజకవర్గం పరిధిలోని బేగం బజార్ లో ఫుట్ పాత్ పై షెడ్ నిర్మించారు. దీంతో స్థానికులకు ఈ విషయాన్ని బల్దియా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల ఫిర్యాదుతో అక్రమంగా నిర్మించిన షెడ్ ను క్రేన్ సహాయంతో తొలిగించారు. బల్దియా అధికారులు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సిటీతో పాటు ఊఓఆం పరిధిలో అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించారు హైడ్రా అధికారులు పాతబస్తీలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలను బుధవారం ఆగస్టు 14, 2024 న తొలగించారు. బండ్లగూడలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు.

## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ

మొదటి పేజీ తరువాయి

కామఖ్య ప్రసాద్ తస(భాజపా), మీరీసా భారతి (ఆర్జేడీ), వివేక్ ఠాకుర్ (భాజపా), దీపేంద్రసింగ్ హుడా (కాంగ్రెస్), ఉదయన్ రాజే భోస్లే (భాజపా), కె.సి.వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (భాజపా) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారి రాజీనామాలతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. అలాగే తెలంగాణలో భారాస తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో, ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేయడంతో ఆ స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

## కాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో కెప్టెన్ వీర మరణం

మొదటి పేజీ తరువాయి

పొందాడు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక పౌరుడు కూడా గాయపడ్డాడు. మరో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారని సమాచారం. శివగఢ్-అస్సార్ బెల్ట్‌లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో రక్తపు మరకలు ఉండడంతో కాల్పుల్లో ఓ ఉగ్రవాది గాయపడి ఉండొచ్చని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి భద్రతా బలగాలు ఒక ఎం4 కార్బైన్, మూడు బ్యాగులను స్వాధీనం చేసుకున్నాయని వర్గాలు తెలిపాయి. ఉధంపూర్ జిల్లాలోని పట్నీతోప్ ప్రాంతానికి సమీపంలోని అకర్ అడవుల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు భావిస్తున్నామని, ఈ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారని ఆయన చెప్పారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్న ఒక ఉన్నత స్థాయి సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తున్నారు. దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభం కావడం గమనార్హం. భారత సైన్యం ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ అస్సార్ అని పేరు పెట్టింది. మంగళవారం తెల్లవారుజామున, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో వరుసగా నాలుగో రోజు కూడా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగాయి. మంగళవారం తెల్లవారుజామున అహ్లాన్ గగర్మండు అటవీప్రాంతంలో కొన్ని అనుమానాస్పద కార్యకలాపాలను సెర్చ్ పార్టీలు గమనించి, వారి ఆచూకీ కోసం కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులను ఏరివేసేందుకు



అదనపు భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. కాశ్మీర్ జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వీకే బిర్ది విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. ఆగస్టు 10న అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందగా, కోకెర్‌నాగ్ బెల్ట్‌లోని అహ్లాన్ గగర్‌మండు అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులను మట్టు బెట్టడానికి భారీ సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభిచారు.

## ప్రజా పాలన అంటే... ప్రాణాలతో చెలగాటమా?

### కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు
### నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు
### మాజీమంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు

హైదరాబాద్ ఆగస్టు 14(నిఘా న్యూస్) కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచి పోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి. పాత పనులకు ఎనిమిది నెలల్కెనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో ప్లలెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా విరీ ప్రజాపాలన అంటే అని కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయితీలకు ఠంచన్‌గా రూ.275 కోట్లు విడుదల చేశాం. నేడు పెండిరగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు అక్రమ అరెస్టులు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు. ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు. 12,769 పంచాయితీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం,కాంగ్రెస్ పాలనలో ప్లలెల్లో పాలన పూర్తిగా పడకేస్తే ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రేటర్ తోపాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి. రాష్ట్ర బడ్జెట్ లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా, కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో పల్లె ప్రగతికి పాతరేసి పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా అని కేటీఆర్ అడిగారు. మున్సిపాలిటీల్లో పెండిరగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మత్తులకు కూడా పైసలు లేక పోవడం దుర్మార్గం కాదా. వర్షాకాలంలో అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు. మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండిరగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈ స్థాయిలో నిధుల కొరత ఉంటే ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటని కేటీఆర్ మండిపడ్డారు. ఆగష్టు 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా. కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పురపాలక శాఖను ఇప్పటికైనా గ్టటెక్కించే ధ్కెర్యం ఉందా మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగి పొర్లుతున్న డ్రైనేజీల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా, బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు పచ్చగా కళకళలాడిన ప్లలెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడటం విరీ అసమర్థతకు, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనం.. విరీ చేతకానితనాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరిచిపోకండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 30 వేల కోట్ల... వందే భారత్ కాంట్రాక్ట్ రద్దు

న్యూఢిల్లీ ఆగస్టు14 (నిఘా న్యూస్) వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు నిర్ణయించిన రూ.30 వేల కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ భారతీయ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. సెమీ-హై-స్పీడ్ రైల్వే సర్వీస్ అయిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తయారీ, నిర్వహణ కోసం ఈ టెండర్‌ను పిలిచారు. ఇందుకోసం అల్‌స్టోమ్ ఇండియా 100 వందే భారత్ రైళ్ల టెండర్‌ను చేజిక్కించుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఆ కాంట్రాక్ట్‌ని రద్దు చేసినట్టు ఆల్‌స్టోమ్ ఇండియా కూడా ధృవీకరించింది. భారతీయ రైల్వే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తమని సంప్రదించవచ్చని తెలిపింది. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్‌గా నిలిచింది. రైల్వే శాఖ టెండర్ కమిటీ, అల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలు తయారీ రేటుపై ఒప్పందంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఆల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్డింగ్ ధర వేయగా ఆ మొత్తం ఎక్కువగా ఉందని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకే బిడ్డింగ్ రేటును రూ.140 కోట్లకు తగ్గించాలని ఆల్‌స్టోమ్ ఇండియాను అధికారులు కోరారు. కానీ ఆల్‌స్టోమ్ ఇండియా రూ.140 కోట్లకు తగ్గడానికి నిరాకరించింది. చివరగా రూ.145 కోట్ల చొప్పున ఒప్పందం కుదుర్చుకోవాలని కంపెనీ భావించింది. రూ. 30 వేల కోట్ల టెండర్‌కు బిడ్లు వేయడానికి వచ్చిన కంపెనీల్లో ఆల్‌స్టోమ్ ఇండియా బిడ్ అత్యల్పం కావడం గమనార్హం. మొత్తం 100 రైళ్ల తయారీకి ఈ టెండర్ జరిగింది. ఇతర బిడ్డర్ స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ.170 కోట్ల అత్యధిక బిడ్ వేశాయి. గతంలో 120 రైళ్లకు చేసుకున్న కాంట్రాక్ట్‌లో 200 వందే భారత్ రైళ్లకుగాను ఒక్కో ట్రైన్‌కు రూ.120 కోట్లకే బిడ్లు పూర్తయ్యాయి. అయితే కంపెనీలు తాజాగా బిడ్ ధరలు ఎక్కువగా కోట్ చేస్తుండటంతో రైల్వే శాఖ మరికొన్ని కంపెనీలకు ఆహ్వానం పలకనుంది. ఎక్కువ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ తెలిపింది. కాగా రైలు సెట్‌లను డెలివరీ చేసిన తర్వాత వాటిని తయారు చేసిన కంపెనీకి భారతీయ రైల్వే శాఖ తొలి విడతగా రూ. 13 వేల కోట్లు చెల్లిస్తుంది. మిగిలిన రూ.17 వేల కోట్లు కంపెనీకి 35 ఏళ్లపాటు నిర్వహణ కోసం చెల్లించాలి. దేశంలో మొట్టమొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. దీన్ని ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన బలోపేతం అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' విజయ గాథకు అద్భుతమైన ఉదాహరణగా భారతీయ రైల్వేలు 2019లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించాయి. మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును న్యూఢిల్లీ-కాన్పూర్-అలహాబాద్-వారణాసి మార్గంలో ఫిబ్రవరి 15, 2019న నడిపారు.




## అన్న క్యాంటీన్‌కు కోటి విరాళం

### మంత్రి నారాయణకు భువనేశ్వరి చెక్కు అందజేత

అమరావతి ఆగస్టు 14(నిఘా న్యూస్) ఏపీ వ్యాప్తంగా పంద్రాగస్టు నుంచి అన్న క్యాంటీన్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అన్న క్యాంటీన్‌లకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరఫున సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రూ.కోటి విరాళం అందజేశారు. ఈమేరకు విరాళం చెక్కును మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఇచ్చారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్‌లు ఎంతో గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది ఎన్టీఆర్ నినాదమని ఆమె గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతుగా విరాళం అందించినట్టు తెలిపారు. ఐదు రూపాయలకే కడుపు నింపడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమమన్న భువనేశ్వరి పేదలు, రోజు కూలీలు, కార్మికులకు అన్న క్యాంటీన్‌లు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తోన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహెూన్నతమైనదన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీల నియామకాన్ని... అడ్డుకోలేమన్న సుప్రీం

మొదటి పేజీ తరువాయి

ఆశ్రయించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా.. ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని పేర్కొంది. అనంతరం పిటిషన్‌పై విచారణను ధర్మాసనం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

## ఢిల్లీలోకి చొరబడ్డ ఉగ్రవాదులు

మొదటి పేజీ తరువాయి

నుంచి ప్రధాని జెండా ఎగురేసి ప్రసంగించనున్నారు. దీంతో భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉగ్ర హెచ్చరికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ వచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15 నాడే ఈ దాడి జరుగుతుందని చెప్పలే మని, పంద్రాగస్టు వేడుకల సందర్భంగా భద్రత పటిష్టంగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదుల సంభాషణలను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బయటపడిరది. ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతివాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్య వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు కూడా భద్రతా వర్గాల చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపూర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. కాగా జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. వీటితోపాటు మూడు బ్యాక్‌ప్యాక్ బ్యాగ్‌లను ఆ ప్రాంతంలో గుర్తించారు. మంగళవారం రాత్రి ఇక్కడి అక్రా అటవీ ప్రాంతంలోని నదీ పరీవాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ మొదలైంది. అమెరికా తయారీ ఎం4 కార్బైన్‌ను ఇటీవల కాలంలో ఉగ్రవాదులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నాటో దళాలు వాడే ఎం16ఏ2కు ఇది తేలికపాటి రకం. 2.5 కేజీల బరువు ఉంటుంది. పొట్టి బ్యారెల్‌తో వేగంగా కదలడానికి అనువైంది. 2021లో అఫ్ఘానిస్థాన్ నుంచి అమెరికా దళాలు బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వదిలి వెళ్లిపోయారు. వాటిని పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థల్కెన లష్కరే, జైషేలు తాలిబన్ల నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అవి గత కొంత కాలంగా మెల్లమెల్లగా పాక్ నుంచి కశ్మీర్‌లోకి చేరుతున్నాయి.

## మాజీ మంత్రి శంకర్ రావును కలిసిన ఎమ్మెల్యే



**షాద్ నగర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** షాద్ నగర్ మాజీ మంత్రి డాక్టర్ పి.శంకర్ రావును స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కలిసారు. బుధవారం హైదరాబాద్ లోని మాజీ మంత్రి శంకర్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడంతో పాటు స్వీటు అందజేశారు. శంకర్ రావు ఆరోగ్య పరిస్థితుల గురించి, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. శంకర్ రావు షాద్ నగర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమకు ఎంతో ప్రోత్సాహం అందించారని, వారి ప్రోత్బలంతోనే తాను ఈరోజు రాజకీయాల్లో నిలవడం జరిగిందని తెలిపారు.

## పెబ్బేరులో బంద్ విజయవంతం

### బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసన



**పెబ్బేరు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** బంగ్లాదేశ్‌లో హిందువులు, ఆలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బుడవారం పెబ్బేరు మండల కేంద్రంలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన బంద్ విజయవంతమైంది. బైక్‌లపై హిందూ ఐక్యవేదిక సభ్యులు బంద్‌ను పర్యవేక్షించారు. పెబ్బేరులోని వ్యాపార సంస్థలు,పెట్రోల్ బంకులు, బ్యాంకులు, విద్యా సంస్థలు,సినిమా థియేటర్ మూతపడ్డాయి. ప్రధాన చౌరస్తాలు, రహదారులు బోసిపోయాయి. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలోభారీ ర్యాలీ నిర్వహించారు. హిందూవాహిని సభ్యులు ఏబీవీపీ,వివిధ రాజకీయ నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హిందూవులపై జరుగుతున్న మారణకాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రేపు మన దేశంలో కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర ఈశ్యాన్య రాష్ట్రాల్లో కూడా బంగ్లాదేశ్ పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.ఇప్పటికైనా హిందుత్వ జాతీయ వాద శక్తులు జాగృతం కావాలని పిలుపునిచ్చారు.

## రొంపేడు పంచాయతీలో శానిటేషన్ డ్రైవ్



**ఇల్లందు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం రొంపేడు గ్రామపంచాయతీలో శానిటేషన్ డ్రైవ్ చేయిస్తున్న పంచాయతీ సెక్రెటరీ. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల విష జ్వరాలు వ్యాపించి ప్రజలు అస్వస్థకు గురయ్యే అవకాశం ఉంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకొని పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అలానే వెలగని చోట వీధిలైట్లను ఏర్పాటు చేశారు.దోమల మందు ఫాగింగ్ చేయించారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అన్వేష్ ఆశా వర్కర్ నాగమణి అంగన్వాడి టీచర్ వెంకటమ్మ హైమావతి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాలను తనిఖీ చేసిన అధికారులు



**లోకేశ్వరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మల్ జిల్లా ఇంటర్ విద్య అధికారి పరుశురాం బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను, లైబ్రరీలు, ప్రయోగశాలను, తరగతి గదులను పరిశీలించారు. అలాగే కళాశాల, కార్యాలయ సిబ్బంది పని తీరు పై సమీక్షించారు. ఈ సమావేశాలలో ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, వెంకటేశ్వర్లు, సాయినాథ్, మహేందర్,వినోద్, విట్టల్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటిపై జెండా ఎగర వేయాలి



**లోకేశ్వరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ సూచించారు.లోకేశ్వరం,మండలం కిష్టపూర్ గ్రామంలో బుధవారం బీజేపీ మండల నాయకుల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా నేటి తరానికి తెలియజేయాలన్నారు. దేశభక్తిని ప్రతి ఒక్కరు పెంపొందించు కునేలా పాటుపడాల్సిన బాధ్యత ఉందన్నారు.

# కామ్రేడ్ నారాయణమ్మకు నివాళులు

### ఐ.ఎఫ్.టి.యు(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి



**జవహర్ నగర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఉమ్మడి విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతోమంది విప్లవకారులు తమ ప్రియమైన అమ్మగా, అక్కగా ప్రేమతో పిలుచుకునే ఇ. నారాయణ (మ్మ) మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఐ.ఎఫ్.టి.యు(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, హైదరాబాద్ జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేశ్వర్లు, భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపిఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరులో బుధవారం తీవ్ర అస్వస్థతకు గురై మరణించారని వెల్లడించారు. అమరుడు, సిపిఐ(ఎం.ఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ ఇ. రామన్నగౌడ్ సతీమణిగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నదని, ఆకశంలో సగం, పోరులో సగం అన్నట్లు భర్తతో పాటు తనవంతుగా విప్లవోద్యమానికి చేదోడు వాదోడుగా కొనసాగిందని కొనియాడారు. ఇంటికి వచ్చిన ఎందరో ఉద్యమకారులను తల్లిలా ఆదరించి, ఎందరికో ఆత్మీయురాలు అయిన నారాయణమ్మ మృతి విప్లవ అభిమానులకు వారి బందు మిత్రులు, కుటుంబ సభ్యులకు తీరనిలోటని అన్నారు. ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఆమే చిత్రపటానికి పూలలతో విప్లవ నివాళులు అర్పించి, విప్లవ జోహార్లు తెలియజేశారు. మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చిట్టెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నరేందర్, శ్రీదర్ సురేందర్, బిట్టు తధితరులు పాల్గొన్నారు.

# నల్ల చెరువులో గుర్రపుడెక్క తొలగింపు

### పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని నల్ల చెరువులో గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించాలని కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి కోరారు. గుర్రపు డెక్క కారణంగా చెరువు అపరిశుభ్రంగా మారిందన్నారు. ఉప్పల్ కార్పొరేటర్ ఆదేశాలతో నల్ల చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపట్టారు. బుధవారం సీనియర్ ఎంటామాలజీ విభాగం అధికారి రజిని, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో గుర్రపు డెక్క కారణంగా దోమలు, ఈగల సమస్య పెరిగిపోయిందన్నారు. దోమల కారణంగానే మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన ప్రజలు పడుతున్నట్టుగా గుర్తు చేశారు. గుర్రపు డెక్కను చెరువులో నుంచి తక్షణమే పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులకు సూచించారు. దీనిపై స్పందించిన అధికారులు తక్షణమే పనులను వేగవంతం చేశారు.కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ పృథ్వి బాకారం లక్ష్మణ్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, పాశికంటి నాగరాజ్, దేవి రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్, ప్రసాద్ అజీజ్, లూకాస్ నల్ల ప్రభాకర్ రెడ్డి, విఠల్ నాయక్ సీ డి వెంకట్, బాకారం అరుణ్, బజారు నవీన్ గౌడ్, ప్రశాంత్, చిన్నా, రంగుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పాయ్ నగర్ వాసులను ఆదుకోండి



### ఎమ్మెల్యేను కలిసిన అండర్ బ్రిడ్జ్ తో నష్టపోతున్న కుటుంబాలు

**మల్కాజిగిరి, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధి వాజ్ పాయ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యూ బీ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం అలైన్ మెంట్ చేసింది. ఈ ప్లాన్ కారణంగా రోడ్డుకు ఇరువైపుల అనేక కుటుంబాల తమ నివాసాలు కోల్పోతున్న పరిస్థితి ఉంది. దీనిపై స్థానిక కేశవ్ నగర్, భసింగ్ నగర్, వాజ్ పాయ్ నగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. ఆయనకు సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు. గత టిడిపి ప్రభుత్వం చేసిన రోడ్డు వైండింగ్ వల్ల స్థలాలు కోల్పోయామని ఆనాటి ప్రభుత్వం ఎటువంటి నష్ట పరిహారం తమకు ఇవ్వలేదు.. ఇప్పుడు కొత్త అలైన్ మెంట్ తో మరింత నష్టపోయే పరిస్థితి దాపురించిందని ఏ మాత్రం ఆధారం లేకుండా రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కాలనీ వాసులు ఎమ్మెల్యేకు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం సంపాదించుకున్న ఇల్లు కోల్పోతే ఇక ఎటువంటి ఆధారం లేదని వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించారని కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ ప్రవీణ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య ఐక్యతకు చిహ్నం త్రివర్ణం

### తెలంగాణ మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా 2024 లో భాగంగా ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాక ప్రాముఖ్యత జాతీయ పతాకంతో దేశ ప్రజల అనుబంధాన్ని మరింత పెంచడం కోసం బుధవారం రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర కమాన్ ఉప్పల్ లో జాతీయ జెండాలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని కుల,మత ప్రాంత వర్గ బేధాభిప్రాయం చూడకుండా పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా అందరూ స్వాతంత్ర్య వేడుకలను జెండా పండుగను జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగారి దేవేందర్ రెడ్డి శామీర్పేట్ ధర్మారెడ్డి మహంకాళి లక్ష్మణ్ రావుల బాలకృష్ణ ఫణిందర్ మద్దెల పద్మ, భాగ్యరాజ్, రాహుల్ రమేష్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంతికుంటలో.. ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభం



**ఫరూక్ నగర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ప్రజలపై ఆంజనేయులు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఫరూక్ నగర్ మండలంలోని దొంతికుంటా తండాలో శ్రీఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డితో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామిని గిరిజనులు ఎంతో గొప్పగా కొలుస్తారని వారికి ఎల్లవేళలా స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. గిరి పుత్రులకు అండదండగా ఆంజనేయ స్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,మాజీ సర్పంచ్, మాజీ వార్డ్ మెంబెర్స్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల కోసం తనిఖీలు




**శ్రీకాళహస్తి, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని షాపింగ్ మాల్స్ అండ్ రెస్టారెంట్స్ లో చైల్డ్ లేబర్ కోసం తనిఖీలు చేశారు. చైల్డ్ లేబర్ ఎవరైనా ఉన్నారని మాకు అనుమానం కలిగిన చోట వారి డీటెయిల్స్ తీసుకొని తదుపరి యాక్షన్ తీసు కుంటున్నాము. తనిఖీలలో ముగ్గురు పిల్లల్ని బాల కార్మికులుగా గుర్తించామని వారి డీటెయిల్స్ అన్ని క్రాస్ వెరిఫికేషన్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ రంగనాథ్ ఏఎల్ ఓ శ్రీమన్నారాయణ ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, సోషల్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ మధుబాబు వెంకటరత్నం మల్లికార్జున పాల్గొన్నారు.

## ఈ నెల 17 నుండి.. పడుకున్న సాయిబాబ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు



**హబ్సిగూడ, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** హబ్సిగూడ రవీంద్ర నగర్ కాలనీ లేన్ నెంబర్ 13 లో గల శ్రీ సంతోషిమాతా సాయిబాబ మందిరంలో ఈనెల 17, 18, 19వ తేదీలలో ఊయలలో పడుకున్న బాబాగారి విగ్రహ ప్రాణప్రతిష్టా పూజా కార్యక్రమాలు వేదపండితులచే నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎం.ఎల్.కాంతారెడ్డి బుధవారం తెలియజేశారు. ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 5.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు బాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. బాబా భక్తులందరూ ఉత్సవంలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాతా శ్రీ సాయిబాబా టెంపుల్ సొసైటీ సలహాదారులు డాక్టర్ వర్రె వెంకటేశ్వరు, వైస్ చైర్మన్ డాక్టర్.యం.రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శిలు ఐ.సునీల్ కుమార్, ప్రభాకర్ రెడ్డి,కోశాధికారి రాండ్ల జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో బంద్ విజయవంతం



**ఇల్లందు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నరమేధానికి నిరసనగా హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలో ప్రశాంతంగా బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీకే శ్రీనివాస్ సంజీవరెడ్డి జయ ప్రకాష్ బాలకిషన్ కీర్తి ప్రసాద్ దోమల మహేశ్వర్ మాధవ్ రామయ్య మందవరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వయనాడ్ ప్రజలకు అండగా నిలుద్దాం

### సిఐటియు నేత కామనురు శ్రీనివాసులు రెడ్డి



**కడప, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** కేరళలోని వయనాడ్లో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో 400 మందికి పైగా మృత్యువాతపడ్డారు. వందలాది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొంతమంది జాడ కానరావడం లేదు. బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చలేనిది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంత సహాయ సహకారాలు అందించినప్పటికీ యావత్ భారత ప్రజానీకం అండగా నిలవాల్సిన సమయమిది. విపత్తు వేళ కేరళలోని వయనాడ్కు ప్రజలంతా అండగా నిలవాలని సిఐ టి యు పిలుపు మేరకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి బాధితులకు పంపాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాపితంగా ప్రజల వద్దకు వెళ్లి బాధితులకు సహాయార్థం విరాళాలు సేకరించాలని నిర్ణయించింది. బుధవారం కడప జిల్లాలోని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బాధితులకు ఉదారంగా విరాళాలిచ్చి సంఘీభావాన్ని చాటాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. రీజినల్ ప్రెసిడెంట్ ఎన్.శివశంకర్ మాట్లాడుతూ కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో 400 మందికి పైగా ఆ మృత్యువాత పడ్డారని, వందలాది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, కొంతమంది జాడ కానరావడం లేదని బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చలేనిదని తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూకేరళ వరద బాధితులకు అండగా నిలించేందుకు విద్యుత్ సర్కిల్ పరిసర ప్రాంతాలలో ప్రజల ఉద్యోగులు నుంచి విరాళాలను సేకరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన కేరళ ప్రజలకు ప్రజలంతా అండగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తిస్థాయి నిధులు అందించాలని డిమాండ్ చేశారు కేరళ రాష్ట్రానికి సంఘీభావంగా విరివిగా ఆర్థిక సహకారం అందజేసిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలంతా బాధితులకు ఉదారంగా విరాళాలిచ్చి సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి సిఐటియు విద్యుత్ జిల్లా నాయకులు కే.సురేంద్రబాబు ఎస్ గంగన్నటీ నాగేష్ రెడ్డి, ఎస్ నందీశ్వర్ రెడ్డి, బి శివ ప్రసాద్ రెడ్డి, చంద్రమౌళి, శ్రీనివాసులు ,కిరణ్ కుమార్ తరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అంబర్ పేట ప్రేమ్ నగర్ లోని హైమావతి హైస్కూల్లో విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆవుల నిరంజన్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులు తమ ఇంటి పైన ఎగరవేయడానికి వీలుగా జాతీయ జెండాలను పంపిణీ చేశారు.

*-అంబర్ పేట, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):*

## ఎల్లమ్మ దేవాలయంలో కుంకుమార్చన



**అంబర్ పేట, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అంబర్ పేట్ సిపిఎల్ రోడ్ తిరుమల నగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, కుంకుమార్చన పూజలు జరిగాయి. మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి. హనుమంతరావు, అంబర్ పేట కార్పొరేటర్ విజయ కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్లు దిద్ది రాంబాబు, పులి జగన్, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ రామ్మోహన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్వాహకులు తూర్పు రామచందర్ ముదిరాజ్ జైహింద్, సత్యనారాయణ ముదిరాజ్ రగోత్తంరెడ్డి అంకిరెడ్డి, లలిత ముదిరాజ్ శోభ రజిత, వల్లి మాలతి, మంజుల సుజాత,సత్య తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై ఎన్ సిసి విద్యార్థుల కవాతు




**ట్యాంక్ బండ్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ ఎన్సీసీ విద్యార్థులు కవాడిగూడ ప్రధాన రహదారులతో పాటు ట్యాంక్ బండ్ పై గల యుద్ధ వీరుల ప్రాంగణం వద్ద హర్ ఘర్ పే తిరంగా పేరిట జాతీయ జెండాలను చేతబూని భారీ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అధికారి సంగీత, పీఈటీ మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో కోటేష్



**ఉప్పల్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** యువత కోరిక మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీ చేస్తున్నానని ఉప్పల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పలేపు కోటేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ యువతకు దిశా నిర్దేశం చేస్తూ వారందరికీ మార్గదర్శకంగా ఉంటానని, యువత సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 14వ తేదీ బుధవారం నుండి సెప్టెంబర్ 14వ తారీఖు వరకు ఐవైసీ యూత్ యాప్ లో ఓటు వేసి నా అభ్యర్థిత్వాన్ని బలపరిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఓటర్ కార్డు కలిగి ఉండి 18 నుండి 35 వయస్సు లోపు వారందరూ ఐవైసీ యూత్ యాప్ లో ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పక్క ప్రణాళికలు చేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మరింతగా బలం చేకూరేందుకు అందరితో కలిసి పని చేస్తానని తెలిపారు.

## ఎలక్షన్ విధుల్లో పాల్గొన్నప్పటికీ బకాయిలు చెల్లించండి



**చంద్రగిరి, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం తాసిల్దార్ నిత్యానంద బాబు మండల పరిధి లోని బి.ఎల్.ఓ,వీఆర్ఓ, వీఆర్ఏ, వెల్ఫేర్, జి.ఎం.ఎస్.కె లతో సమావేశం నిర్వహించారు. ఆగస్టు 20వ తేది నుండి ఓటర్ లిస్ట్ ప్రత్యేక క్యాంపులు సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు,విధి విధానాలపై చర్చించారు. బి.ఎల్.ఓ లు తాసిల్దార్ దృష్టికి పలు సమస్యలు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం గత మూడు సంవత్సరముల నుంచి బిఎల్ఓ లు ఎలక్షన్ విధులలో పాల్గొన్నప్పుడు రావలసిన బకాయిలు రాలేదు. తమ సొంత డబ్బు ఖర్చుచేసి ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల విధులు నిర్వహించామన్నారు. ఈ సమస్య పై స్పందించి బి.ఎల్.ఓ లకు అందదవలసిన బకాయిలు అందే విధంగా చూడాలని తాసిల్దార్ పేర్కొన్నారు.

# కార్పొరేట్లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

- విద్యాశాఖకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం
- కార్పొరేట్లకు వరంగా మారిన వైనం
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న గురుకుల విద్యార్థులు



**ఎల్బీనగర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ నిలయాలు అయినటువంటి గురుకుల పాఠశాలలో నాసిరకం, నాణ్యతలేని ఆహారం, దుర్గంధపూరితమైన పరిసరాలతో వేలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని చికిత్స అందక పాము, తేలు, దోమ కాట విష జ్వరాలా, ఫుడ్ పాయిజానింగా తెలియక భయాందోళనలతో విద్యార్థుల ప్రాణాలు పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో సైంటిఫిక్ అప్రోచ్ లేకుండా అనాలోచిత విధానాలతో కోట్లాది రూపాయలు బడ్జెట్ ఉన్న గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు, రెగ్యులర్ ఉపాధ్యాయులను, మేస్ చార్జీలను పెంచకుండా అతి తక్కువ నిధులు కేటాయిస్తూ శ్రమజీవుల బిడ్డల భవిష్యత్తుపై కక్ష సాధింపు చేస్తుందని ప్రభుత్వ నిర్లక్ష్యంతో గురుకుల పాఠశాలలో కల్లోల పరిస్థితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కారణమయ్యాడు. సత్వరమే గురుకుల పాఠశాలలో హెల్త్ ఎమర్జెన్సీ విధించి ప్రక్షాళన చేసి పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి తగు దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా మౌలిక వసతుల కల్పన శాశ్వత భవనాలు బడ్జెట్లో మేస్ చార్జీలు పెంచకుండా సైంటిఫిక్ అప్రోచ్ లేకుండా ఫుడ్ పాయిజనింగ్ కు కారణమయ్యారు. అనేక సంఘాలు ,అనేక కమిటీలు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించి, అనేక సూచనలు తెలిపిన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలతో ఫుడ్ పాయిజనింగ్ తో ప్రాణాలు పోతుంటే వేలాది కోట్ల పెట్టుబడులకు విదేశాలు తిరుగుతున్నారని భవిష్యత్తులో విద్య, సైన్స్ టెక్నాలజీ కలిగిన నాణ్యమైన మానవ వనరులే రాష్ట్ర అభివృద్ధి దోహద పడతాయని ముఖ్యమంత్రి గుర్తించాలని అన్నారు. చేతగాని ముఖ్యమంత్రి విద్యాశాఖను పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారు. సమాజంలో విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. అన్ని రంగాల్లో అభివృద్ధికి రెండు లక్షల పైగా బడ్జెట్ ప్రవేశపెట్టి, విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించి తన చిత్తశుద్ధి చాటుకున్నారు. ఒకవైపు హైకోర్టులో ఫీజులు నియంత్రణ కమిటీ ఎందుకు వేయలేదని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# రజిని హెల్పింగ్ హాండ్స్ రక్తదాన శిబిరం



**ధర్మవరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ఆండ్ రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో దాదాపు 30 మంది రక్తదానం చేసిన యువకులు. అనంతరం రక్త బంధం ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ రజిని హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు అయిదు సంవత్సరాలుగా బ్లడ్ క్యాంప్ నిర్వహిస్తున్నామని రక్తదానం చేయడానికి దాదాపు 30 మంది యువకులు హాజరయ్యారని తెలిపారు. ఈ రక్తాన్ని తాడిపత్రి చుట్టుపక్కల ఉన్న తలేసేమియా చిన్నారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రతి ఏటా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపడతామని రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్ కన్నా వెంకటేష్ తెలియజేశారు. గీత నగర్ వార్డ్ కౌన్సిలర్ కేత లోకేష్ ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ జయ ప్రకాష్ ఉదయ్ కుమార్ చంద్రశేఖర్ శంకర బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అశోక్ విజయ్ కుమార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యుల వన భోజనాలు

### గ్రామదేవతలకు మొక్కులు చెల్లింపు



**ముస్తాబాద్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన శ్రావణమాసంలో వనభోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వన భోజన కార్యక్రమం ప్రారంభించారు. సంఘం సభ్యులు, పిల్లలు మహిళలు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా సంఘం మహిళా సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో గ్రామదేవతలైన పోచమ్మ,మైసమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ నాగదేవత అమ్మవార్లకు. సకుటుంబ సపరివార సమేతంగా నైవేద్యాలు, పిండి వంటలు,సమర్పించి మొక్కులు చెల్లిస్తామని పేర్కొన్నారు. పాడిపంటలు బాగా పండాలని రైతులు, పిల్లాపాపలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించామని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలకు రావడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిక్షపతి శ్రీనివాస్ రాజు రమేష్, కూర సంతోష్,సురేందర్, శ్రీకాంత్, నగేష్, రమేష్, దినేష్ విజయ్ కుమార్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఆదరణ లేని మహిళలకు.. ప్రతి నెల బియ్యం పంపిణి

### విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఆకలి బాధతో పేదవారు ఎవరు బాధ పడకూడదనే సంకల్పంతో డొక్కా సీతమ్మ బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గోకవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పలువురు నిరుపేదలు, భర్తను కోల్పోయి ఏ ఆదరణ లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల 25 కేజీల బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. గత కొంత కాలంగా ప్రతి నెల దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా ఆగస్టు నెలకు సంబంధించి మందపాటి మణిరత్నం, పడాల వెంకన్న, రజిని శ్రీనివాస్, దార్ల భారతి, కొర్పు శ్రీను, పలువురు కుటుంబాలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది 25 కేజీల బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# గుండ్లపోచంపల్లిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**మేడ్చల్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బిజెవైఎం మున్సిపల్ అధ్యక్షుడు బట్టికడి విక్రమ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి పాల్గొని జెండాఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ వంద లాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్ష లాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా ఈ రోజు దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసే వారని, రవి అస్తమించ ని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావవే కారణమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్, కౌన్సిలర్ అమరం సరస్వతి, భాజపా సీనియర్ నాయకులు కిషన్, బండారి నరేష్, బిజెవైయం మున్సిపల్ ఉపాధ్యక్షులు పిట్ల అశోక్, చింత శ్రీకాంత్, బిజెవైయం నాయకులు భానుప్రసాద్, అరుణ్, ప్రవీణ్, రాజేష్, ప్రదీప్, నాని, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

### హాజరైన శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



**నరసరావుపేట, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాగ్దేవి విద్యాసంస్థల విద్యార్థులు, ఎమ్మెల్యే చదలవాడతో కలిసి 150 అడుగుల జాతీయ జెండాతో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. నరసరావుపేట స్థానిక జేఎన్టీయూ కళాశాల నుండి పాలకేంద్రం మీదుగా ర్యాలీగా బయలుదేరి పల్నాడు బస్టాండ్, ఏరియా ప్రభుత్వ వైద్యశాల మీదుగా గడియార స్తంభం సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం జాతీయ జెండాతో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు పిరమిడ్ విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, రోటరీ క్లబ్ ఫాస్ట్ గవర్నర్లు కే.పీ.రంగారావు, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ సాతులూరి శివకుమార్, ట్రెజరర్ కట్టమూరి ఆంజనేయులు, అసిస్టెంట్ గవర్నర్ ఎం. సుమిత్ర కుమార్, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ యస్.కె.జిలానీ మాలిక్, పోటు అచ్యుత్, రాయల శ్రీనివాసరావు, ఎన్ మల్లికార్జునరావు, వాగ్దేవి కాలేజీ డైరెక్టర్లు ఓగురి నాగేశ్వరావు, రామకోటేశ్వరావు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆగస్టు 15 న జాతీయ జెండా చేత భూనీ మన స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవాలని, దాని ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కోరారు.

## శ్రీనివాసపురంలో జోనల్ కమిషనర్ పర్యటన



**రామంతాపూర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్లోని శ్రీనివాసపురం ఈస్ట్, రామ్ శంకర్ నగర్ లలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా కాలనీలలో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజల అవస్థలను గమనించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జోనల్ కమిషనర్ కార్పొరేటర్ తో కలిసి కాలనీలో పర్యటించి స్ట్రాం వాటర్ లైన్ కు సంబంధించిన పనులను రూ.77 లక్షలు మంజూరు చేయించి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు ఈ.ఈ నాగేందర్ డి.ఈ. చందన, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణ దాస్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులను సన్మానించిన జడ్పిటిసి



**చంద్రగిరి, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని బుధవారం పాకాల మండలం నందు త్రివిధ దళాల్లో సేవలు అందించిన వారికి హర్ ఘర్ తిరంగా అను కార్యక్రమంలో భాగంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగిందని పాకాల ఎంపీడీఓ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి విచ్చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఆర్మీ టి.రామచంద్ర, బాలశేఖర్ రెడ్డి,కె.కన్నయ్య నాయుడు,అమర్నాథ్ రెడ్డి, డి.దొరస్వామి,మనోహర్ రెడ్డి,మాజీ బి.ఎస్.ఎఫ్ వి.రామ్మూర్తిలు త్రివిధ దళాలలో పనిచేసే సేవలందించిన వారికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మాలతి,పంచాయతీకార్యదర్శులు, సర్పంచులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతులకు.. అడ్డాగా మారిన ఇందిరా నగర్ మెట్లు



**రామంతాపూర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ ఇందిరా నగర్ ప్రధాన రహదారి పైనుండి ప్రజలు ఇందిరానగర్ కు వెళ్లే దారి మెట్లు తాగుబోతులకు అడ్డగా మారిందని బస్తీ వాసులు రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు. ఇంతకుముందున మెట్లు తీసి వర్టికల్ గా వేయడం ద్వారా తాగుబోతులకు అడ్డాగా మారిందని, చైను స్నాచింగ్, అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, తాగి అందరిని దూషించడం లాంటి సంఘవి ద్రోహక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు డి.ఈ.సరిత, ఏ.ఈ.ఆనంద్ లను పిలిపించి కార్పొరేటర్ దగ్గరుండి వారికి సమస్యలను తెలియజేసే వర్టికల్ మెట్లను తొలగించాలని సూచించారు. వారు వెంబడే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు బెల్టుల పంపిణీ




**ధర్మపురి, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో50 మంది విద్యార్థులకు గొల్లపల్లి మండలం లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన కాల్వ శ్రీరాంపూర్ వేదపాఠశాల ప్రధానాచార్యులు తిప్పర్తి సత్యాచార్యులు విద్యార్థులకు ఐడి కార్డులు,టై, బెల్టులు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పత్తిపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.పి నరేందర్ రావు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైనవి అందించటం సంతోషకరమైన విషయమని ఇంకా దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యాచారి మాట్లాడుతూ విద్యార్థులు ఏకగ్రాతతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీలత,శారద,సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ కాంగ్రెస్ ఇంచార్జ్ ను సల్మానించిన నేతలు



**లోకేశ్వరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ముధోల్ మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, నారాయణ పటేల్ ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుధవారం కలిసి ఘనంగా సన్మానించి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఎన్ని సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ముధోల్ నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ అభ్యర్థి పి.సమరసింహారెడ్డి, ముదోల్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ అభ్యర్థి ఎండి షఫీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ ఇన్చార్జ్ ఎంఏ లతీఫ్,లోకేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి అర్ష ప్రసాద్,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శంకర్ చంద్రే, జె.డి.రామ్, తదితరులు పాల్గొన్నారు.

## 25 వేల అడుగుల జాతీయ పతాకం



**భీమిలి, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** స్వాతంత్ర ఫలాలను అందించిన మహనీయులను స్మరించుకుని నివాళులు అర్పించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సమరయోధుల త్యాగాలను నేటి యువత తెలుసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో బుధవారం సెంట్రల్ పార్క్ సమీపంలో మహిళా కళాశాల వద్ద 25 వేల అడుగుల భారీ జాతీయ పతాక ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.

## గృహ నిర్మాణాల్లో.. ప్రతివారం ప్రగతి చూపించాలి



**విశాఖపట్నం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** జిల్లా వ్యాప్తంగా చేపట్టిన గృహ నిర్మాణాల్లో ప్రతివారం ప్రగతి కనిపించాలని విశాఖ జిల్లా కలెక్టర్ హరింద్ర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో బుధవారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలు త్వరితగతిని పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో జాతీయ జెండాల పంపిణీ



**అడ్డగూడూరు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు మహనీయుల విగ్రహాలను శుభ్రపరిచి పూలమాలవేసి వారి సేవలను స్మరించుకొని జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, మరాటి కుమారస్వామి, కొత్తోజు నవీన్, మద్ది నరేందర్, కూరాకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విడిపోయిన భార్యాభర్తలకు కౌన్సిలింగ్

### మళ్లీ కాపురం చేస్తామని ఒప్పందం

### ఎస్ఐ సక్రియా నాయక్ కు గ్రామస్తుల అభినందనలు



**లోకేశ్వరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** మండలంలో ని బాగపూర్ గ్రామానికి చెందిన దర్శనం నరేష్ కు,నగర్ గ్రామానికి చెందిన అనితకు 11 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా వీరికి తేజశ్రీ, మిన్ను, సంతానం. ఇటీవల భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి గొడవ పడగా భార్య పుట్టింటికి వెళ్ళడంతో నరేష్,మత్తుకు బానిసయ్యాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సక్రియా నాయక్ బుదవారం భార్య భర్తలను పోలీసు స్టేషన్ కు రప్పించి విడిపోయిన వారిని ఒక్కటిగా కలిపి శాలువాతో సన్మానించారు.

# గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై జిహెచ్ఎంసి సమీక్ష

### పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం




**మల్కాజిగిరి, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** గణేష్ ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధి లో ఏర్పాట్లపై డిప్యూటీ కమీషనర్ కమిషనర్ జీ.రాజు అధ్యక్షతన సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాలకు చెందిన అధికారులు, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ కమిటి సభ్యులు, ఉత్సవాలు నిర్వహించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు చేశారు. మిని ట్యాంక్ బండ్ లో (ఫుల్ ట్యాంక్ లేవల్ నీటిని ఉండే విధంగా) చూడాలి అన్నారు. పారిశుధ్యం పరిశుభ్రత పర్యవేక్షణ చేయాలని, దోమలు నివారించుటకై తగు చర్యలు (ఫాగింగ్), మొబైల్ టాయిలెట్లు, తాగునీరు ఏర్పాట్లు చేయాలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు జిహెచ్ఎంసీ అధికారులను కొరటం జరిగినది. ఉప కమీషనర్ జి.రాజు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలందరు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలి అన్నారు. ఉత్సవాల సందర్భంగా బక్తులకు ఎటువంటి ఆటంకాలు రాకుండా ఏర్పాట్లు చేస్తాం అన్నారు. పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ సిబ్బందికి అదేశాలు చేశారు. ఆర్.శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ సిటీ ప్లానర్ మల్కాజిగిరి సర్కిల్, దయానంద్ మున్సిపల్ కమిషనర్, నరసింహారెడ్డి సూపరింటెండెంట్, వై.నాగరాజు, శానిటరీ సూపర్వైజర్, మల్కాజిగిరి సర్కిల్, శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్, డాక్టర్.బి.జె.వనజ కుమారి వెటర్నరీ డాక్టర్, నవీన్ కుమార్ వాటర్ బోర్డు మేనేజర్ సైనిక్పురి, సుమన్ క్రిస్టినా ఏ ఈ వినాయక్ నగర్, జె నర్సిరెడ్డి సబ్ ఇన్స్పెక్టర్, లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మల్కాజిగిరి సర్కిల్, పి.సందీప్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్, బి. లక్ష్మీ దీపక్, అసిస్టెంట్ ఇంజనీర్, మల్కాజిగిరి సర్కిల్ అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది ఉన్నారు.

# 15 రోజులుగా అందని మధ్యాహ్న భోజనం

### పాఠశాలను తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి యాదయ్య



**తాండూరు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** విద్యార్థులకు చదువుతోపాటు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందే విధంగా చూడాలని మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య ఉపాధ్యాయులకు సూచించారు. బషీరాబాద్ మండల పరిధిలోని కొర్వి చెడ్ గనిలోని ప్రాథమిక పాఠశాలలో గత 15 రోజుల నుండి మధ్యాహ్న భోజనం నిర్వాహకులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం లేదనే విషయాన్ని మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య తెలుసుకుని పాఠశాలలో పర్యటించి విద్యార్థులకు 15 రోజుల నుంచి మధ్యాహ్నం భోజనం అందడం లేదనే విషయాన్ని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల దినాల్లో మధ్యాహ్న భోజనం అందే విధంగా చూడాలని వెల్లడించారు. అదేవిధంగా వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు చదువు కోసం ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని, వారికి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగే విధంగా అహర్నిశలు కృషి చేయాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల దినాల్లో విద్యార్థుల సంరక్షణ చూసుకోవాలని వెల్లడించారు. మధ్యాహ్న భోజనం విషయంలో మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గోకవరం, తంటికొండ గ్రామాల్లో కలెక్టర్ తనిఖీలు



**గోకవరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** గోకవరం మండలం గోకవరం తంటికొండ గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి. తొలుత గోకవరం జడ్పీ హైస్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మౌలిక సదుపాయాలు, పనుల పురోగతి, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు బోధనా విధానంపై వివరాలు తెలుసుకుని సమగ్ర నివేదిక అందజేయవలసిందిగా ఆదేశించారు. తదుపరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు శాతం, అందుబాటులో ఉన్న మందులు వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి ఆసుపత్రుల్లో వైద్య సేవలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అక్కడనుండి తంటికొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం అందజేసేందుకు వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలియజేశారు. పాఠశాల ఆవరణలోనూ పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మాజీ సైనికుల సేవలు ప్రశంసనీయం

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, అగస్ట్ 14 (నిఘా న్యూస్):** దేశానికి విశేష సేవలు అందించిన మాజీ సైనికుల సేవలు ప్రశంస నీయమని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా మహిళా వర్శిటీలో గల ఇందిరా ప్రియ దర్శిని ఆడిటోరియం నందు బుధవారం వీర నారీమణులు, మాజీ సైనికులకు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వీరందరినీ స్మరించుకోవడం వారిని సన్మానించుకోవడం చాలా సంతోషంగా వుందని అన్నారు. ఎందరో త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం లభించిందని వారి వ్యక్తిత్వాలను పిల్లలకు నేర్పించాలని కోరారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధిగా భావించి నగర శుభ్రతకు సహకరించాలని కోరారు. పరిశుభ్రత మన తిరుపతిని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహిళా వర్శిటీలో నిర్వహించిన ఇటువంటి గొప్ప కార్యక్రమానికి హాజరవ్వడం చాలా సంతోషం గా వుందని చెప్పారు. సైనికుల వీర మరణం దేశానికి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజల్లో విద్యార్థుల్లో దేశ భక్తి భావం పెంపొందించు కోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా వర్శిటీలో వి.సి.ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ రజని,ఏ.ఎస్.పి.కులశేఖర, టూరిజం శాఖాధికారి రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖాధికారి రవీంద్రనాథ్ రెడ్డి, వే ఫౌండేషన్ ప్రతినిధి అంకయ్య మాజీ సైనికుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత చదువు దేశానికి వెలుగు

### ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్



**తిరుపతి, అగస్ట్ 14 (నిఘా న్యూస్):** విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువులు దేశానికి వెలుగు అని తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.బాలాజీ అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పండిట్ జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో బుధవారం ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్ అధ్యక్షతన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లోని తొమ్మిది ఉన్నత పాఠశాలలలో గత విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన 27 మంది విద్యార్థినీ విద్యార్థులకు, అలాగే తొమ్మిది నగరపాలక ఉన్నత పాఠశాలలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు కండువాలు, మెమెంటోలు, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి డివిజన్ ఉపవిద్యా శాఖ అధికారి కె బాలాజీ మండల విద్యాశాఖ అధికారి తిరుపతి అర్బన్ భాస్కర్ నాయక్ ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ ,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజినల్ డైరెక్టర్ తహ సున్నిసా బేగం, పోరం ఆర్టిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ మెంబర్ నడిమింటి చంద్రకళా రెడ్డి, విలాసిటీ నీట్ ఐఐటి అకాడమీ డైరెక్టర్ వీరశేఖర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ మెంబర్ రాజ్ కుమార్ లు, పలువురు వక్తలు హాజరయ్యారు. తిరుపతి ఉపవిద్యా శాఖాధికారి కే.బాలాజీ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలలో జి.లక్ష్మణ్(590 మార్కులు, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మాడవీధి), కె మౌనిక, (580 మార్కులు,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ హై స్కూల్ కొర్లగుంట అలాగే, ప్రదీప్ (579 మార్కులు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ హై స్కూల్ కొర్లగుంట) విద్యార్థిని విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించడం గొప్ప విషయమన్నారు. ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలు, తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు బాగా ఇష్టపడి చక్కగా చదివి సైంటిస్టులుగా, డాక్టర్లుగా, ఐఏఎస్ ఐపీఎస్ లుగా కావాలని, తెలియజేస్తూ మెరిట్ విద్యార్థులను అభినందించారు. బి.బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో మొదటి మూడు ర్యాంకుల వచ్చిన వారికి మెమెంటోలు సన్మానాలు జరుగుతాయని, అన్ని పాఠశాలలు కలిపి ఒకచోట కార్యక్రమం జరిపి అభినందనలు తెలియజేయడం గొప్ప విషయమని, విద్యార్థుల భవిష్యత్తులో చదువులో మంచిగా రానించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని తెలియజేసి మెరిట్ విద్యార్థులను అభినందించారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తహ సున్నీసా బేగం మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లోని విద్యార్థులలో ప్రేరణ కలిగించాలని, పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఎలాంటి కార్యక్రమాలతో మంచి మోటివేషన్ కల్పించే అవకాశం మా సంస్థకు కలిగిందని విద్యార్థులు విద్య లో బాగా రాణించాలని, భవిష్యత్తులో విద్యార్థులకు విద్య పెద్ద ఆస్తి అని, కృషి పట్టుదల ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని, తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు పేద విద్యార్థులకు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు యుటిఎఫ్ నాయకులు బండి మధుసూదన రెడ్డి, నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే నెహ్రూ



**గోకవరం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ప్రతి ఇంటిపై తివర్ణ పతాకం ఎగరాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గోకవరంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. స్థానిక ఎంపీడీవో గోవింద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీగా విద్యార్థులు, నాయకులు ప్రజలు సుమారు 4 వేల మంది పాల్గొనడం జరిగింది. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులతో ఎమ్మెల్యే నెహ్రూ జాతీయ పతాకం చేతపట్టి భారీగా ర్యాలీ చేపట్టారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో, ప్రతి ఇంటిపై జాతీయ త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని ఎమ్మెల్యే నినదించారు 600 అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో దాసరి తమ్మన్న దొర కాలేజ్ విద్యార్థులు, కె.వి.ఎస్ డిగ్రీ కాలేజ్విద్యార్థులు ,రాజా కాన్వెంట్ విద్యార్థులు పాల్గొని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పాల్గొని భారత్ మాతకు జై అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరస్వతి, డిప్యూటీ తాసిల్దార్ రజని, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీడీఎల్ లో మహిళలకు ఉచిత వైద్య శిబిరం



**పటాన్ చెరు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** పటాన్ చెరు మండలం భనూర్ గ్రామ పరిధిలోని బీడీఎల్ ఆసుపత్రిలో ఒమేగా ఆసుపత్రి అధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ నెల 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బీడీఎల్ పరిశ్రమ మహిళా ఉద్యోగులు, బీడీఎల్ టౌన్ షిప్ మహిళలు, సిఐఎస్ఎఫ్ మహిళలకు వివిధ రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఒమేగా ఆసుపత్రికి చెందిన ఆంకాలజీ, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు, టెక్నీషియన్లు వైద్య శిబిరంలో సేవలందించారు. సుమారు 300 మంది మహిళలు గైనిక్ సమస్యలు, పాప్ మేర్, మెమోగ్రఫీ, రాండం షుగర్ తదితర పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్. కిషన్, ఉమెన్స్ వేవ్స్ అధ్యక్షురాలు ఎల్.శోభారాణి, సీఎంఓ డాక్టర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ పవన్, ఐఎన్టియుసిఅధ్యక్షులు అహమదుల్లా, బి.వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, ఒమేగా ఆసుపత్రి డిజిఎం అనిల్ కుమార్, మహిళా ప్రతినిధి పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## ఆటో క్యాబ్ డ్రైవర్లకు.. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయండి

### మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు



**ఉప్పల్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఆటో క్యాబ్ డైవర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రం అందజేశారు. జనరల్ యూనిటీ ఫర్ తెలంగాణ సంఘం (గట్స్ ) ఆధ్వర్యంలో వారికి సమబందించిన సమస్యలను యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్బంగా యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సమస్యలను ముఖ్యంగా పెరిగిన ఛార్జిలను అనుకూలంగా మీటర్ చార్జీలు పెంచాలని, ఆటో క్యాబ్ డ్రైవరలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరుతూ తదితర సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ ఈ సమస్యలు అన్ని ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ ఉన్నారు.

## నేడు ఖమ్మంలో ముఖ్యమంత్రి పర్యటన

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఖమ్మం జిల్లాలోని వైరాలో రుణమాఫీ రైతుసదస్సులో నేడు పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రత బందోబస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలసి బుధవారం పరిశీలించారు. వైరాలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ గ్రౌండ్,సభ వేదికను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో పూర్తి స్థాయిలో నిఘా,పటిష్ట మైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులు, సిబ్బందితో వైరాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దిశానిర్దేశం చేశారు.ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు.పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వాహనాలకు,ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, నగర పర్యటన సజావుగా సాగేలా 950 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏసీపీలు సిఐలు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల

### 300 అడుగుల భారీ జాతీయ జెండాతో భారీ ర్యాలీ



**కోరుకొండ, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** మహోజ్వల చరిత్ర గల మన దేశ సమగ్రత కాపాడడం మనందరి కర్తవ్యం. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయం. మన తెలుగు వాడైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకం. గర్వకారణం. ప్రతి ఇంటి పై, ప్రతి కార్యాలయంపై మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిద్దాం. స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా రాజానగరం మండల కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు రెండు వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర రంగాల వారు అతిపెద్ద భారతీయ జాతీయ జెండాను చేతబట్టి నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు ప్రజలు విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కౌన్సిలర్ శంకుస్థాపన




**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు శాంతి నగర్ లో బుధవారం శ్మశానవాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు 17 లక్షల నిధులను కేటాయించిన స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు శామ్యూల్ మోహన్ రెడ్డి, సంతోష్ గౌడ్, నిరంజన్ రెడ్డి ,నిరంజన్ గౌడ్, సమ్మయ్య కాలనీల పెద్దలు రమాదేవి, మల్కన్న, నర్సప్ప, మల్లయ్య, మల్లేష్ రామ చందర్, తిరుమల్, రహ్మతుల్లా, శ్రవణ్, డొమినిక్, అమ్రేష్ మధుసూదన్ రెడ్డి, సమ్మక్క, పద్మ, చాకలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి



**పటాన్ చెరు, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు, కీర్తి శేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విష్ణువర్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జివీఆర్ జయంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం విక్రం రెడ్డి, పృథ్వీరాజ్, భవాని ఆంజనేయులు, వహీద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి



**తూప్రాన్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన సదస్సును మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ డివిజన్ కేంద్రంలోని యువకులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన సదస్సులో అవగాహన కల్పించారు. చదువుకున్న యువకులు తమ బాధ్యతగా విద్యార్థులను పెడదారిన పట్టకుండా డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా మత్తు పదార్థాలు అలవాటు కాకుండా తగు సూచనలను చేయాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు వివరించారు. దీనిని బాధ్యతయుతంగా నిర్వహించి డ్రగ్స్ రహిత తూప్రాన్ మున్సిపల్ గా ఏర్పాటు చేయాలని వారు యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ బృందం, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం



**తిరుపతి, అగస్ట్ 14 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తిరుపతిలోని 29 ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి.ఎస్ఎం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఇంటింటికీ జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో బుధవారం తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులందరూ దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. నేటితరం విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి పునాదులని చెప్పారు. విభిన్న రంగాల్లో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని చెప్పారు. కార్యక్రమంలో సుబేదార్ ప్రసాద్, బీహెచ్ఎం బీఎన్ రెడ్డి, హావల్దార్ రూపేష్ పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష

- వ్యాపారస్తులకు నష్టం కలగకుండా విస్తరణ పనులు చేపడతాం
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ గణపతి రెడ్డి



**మియాపూర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** పటాన్ చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా జాతీయ రహదారి విస్తరణ పనులు చేపడతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ గణపతి రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, అధికారతో కలిసి రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో విస్తరణ మూలంగా పటాన్ చెరు పట్టణంలో వ్యాపార సమస్యలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఇటీవల తమ దృష్టికి తీసుకుని రావడంతో, క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని గణపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ మాట్లాడుతూ రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో పోచమ్మ బోనాలు

### బహిష్యవాణి వినిపించిన జోగిని భవాని

**పాలకుర్తి, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగాయి. పోచమ్మ కాలనీలో అలాగే హరిజన కాలనీలో బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు ఆడపడుచులు బోనంకుండలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొని అమ్మా మా పిల్లాపాపల్ని పాడిపంటలని గ్రామాన్ని చల్లంగా చూడు అని వేడుకొని వచ్చే సంవత్సరం ఇంకా అంగరంగ వైభవంగా పండగ నిర్వహించుకుం టామని వేడుకున్నారు. బోనాల పండగ సందర్భంగా పోతురాజుల నృత్యాలతో శివసత్తుల పూనకాలతో, బైండ్ల రాజుల విన్యాసాలతో, అంగరంగవైభంగా జరిగాయి. భవిష్యవాణి (రంగం)వినిపించిన జోగిని భవాని భవిష్యవాణిలో జోగిని భవాని మాట్లాడుతూ ఈసారి పండగ అంగరంగ వైభవంగా నిర్వహించారని గ్రామాన్ని పిల్లాపాపల్ని ప్రజలను పాడిపంటలను ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని దీవించి ఈసారి వర్షాలు కూడా సకాలంలో కురుస్తాయని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో సుఖసంపదలతో అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉంటారని చల్లని దీవెన ఇచ్చారు.



గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల పండగ సందర్భంగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలవకుండా తాగునీటి సౌకర్యం చలువ పందిళ్లు అలంకరణతో విద్యుత్ కాంతులతో వెలిగి పోయాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర చారి,అలాగే విద్యుత్ శాఖ వారు నిరంతర విద్యుత్ అందించగా, ఇలాంటి అమాచార్య సంఘటనలు జరగకుండా పాలకుర్తి ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును అడుగడుగునా ఏర్పాటు చేశారు.

# జనవాసాల మధ్య.. మృత పశువుల వ్యర్థాలు

### అఖిలపక్షం నేతల ఆందోళన

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**మోత్కూరు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీలోని సమస్యల పై మున్సిపల్ కమిషనర్ కి అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.బుధవారం అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ మోత్కూరులో స్టేట్ బ్యాంకు ముందు వాహనాల నిలిపివేత తో వాహనదారులకు కలిగే ఇబ్బందుల పై,మోత్కూర్ కేంద్రంలో జనవాసాల మధ్యలో నిర్వహించే మటన్,చికెన్ మాంసం యజమానులకు మున్సిపాలిటీ ఏర్పాటుచేసే షెల్టర్ లో గాని ఊరు బయట గాని ఏర్పాటు చేయాలనీ,లేనిచో వాళ్ళు విసిరేసిన వ్యర్థాలకు పాదాచారులు కుక్కలు,కాకులతో ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే జానవాసాల మధ్య నిర్వహిస్తున్న పందుల దొడ్లను,పశువుల దొడ్లను ఏర్పాటు చేయడంతో మలమూత్రాలతో దోమలు తయారై డెంగ్యూ,చికెన్ గున్యా తదితర వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే వాటిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సింహా,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగొని రామచంద్రు, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మండల నాయకులు బయ్యని రాజు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మరాఠి అంజయ్య,సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుల్కారం మల్లేష్, సిపియం పార్టీ జిల్లా నాయకులు బొల్లు యాదగిరి, టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

- సీతారామను త్వరితగతిన పూర్తి చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారి ఖమ్మంజిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ఖమ్మంజిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రత్యేక ప్రణాళికను విడుదల చేయాలని సిపిఐ ఖమ్మంజిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంజిల్లాలో వ్యవసాయం ప్రధానంగా ఉన్న జిల్లా అని నాగార్జున సాగర్ ఎడమ ఆయకట్టు పరిధిలో రెండున్నర లక్షల ఎకరాలు సాగవుతుందని కానీ గడిచిన మూడేళ్ళుగా వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు అందించడం ద్వారా ఖమ్మంజిల్లాలో సాగునీటి కొరత తీరుతుందని దీని కొరకు సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ప్రసాద్ కోరారు. ఖమ్మం జిల్లా విద్యా, వైద్యానికి కేంద్రంగా భాసిల్లుతుందని హైదరాబాద్ తర్వాత స్థాయి విద్య, వైద్య సంస్థలు ఖమ్మంలో ఏర్పాటు చేశారని కానీ యూనివర్సిటీని ఏర్పాటు చేయక పోవడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఉమ్మడి జిల్లాలో విశ్వ విద్యాలయాలు ఉండగా ఒక ఖమ్మం జిల్లా పట్లనే గత ప్రభుత్వం వివక్ష ప్రదర్శించిందని ఖమ్మంలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో గిరిజన జనాభా అధికంగా ఉందని గిరిజన యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయాలన్నారు. పూర్తి వ్యవసాయ అధారిత జిల్లా కావడంతో ఉపాధి కల్పన రంగాలు ఖమ్మం జిల్లాలో వట్టిపోతున్నాయని స్థానిక వనరులను వినియోగించుకుని పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి కల్పనకు దారి చూపాలని ఆయన కోరారు. రుణమాఫీ విషయంలో రైతుల నుంచి ఆవేదన వ్యక్తమవుతుందని రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రసాద్ కోరారు. చిన్న చిన్న అభ్యంతరాలు పొరపాట్లను సరిచేసి ప్రతి రైతుకు మేలు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ప్రసాద్ తెలిపారు.

# వసతి గృహ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి




### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ప్రభుత్వ సతి గృహాలలో చదువుకునే విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచే విధంగా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి వసతి గృహ సంక్షేమ అధికారులకు సూచించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రజా భవన్ లో ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి అధ్యక్షతన తహసీల్దార్లతో, మండల అభివృద్ధి అధికారులతో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, వసతి గృహ సంక్షేమ అధికారులతో అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో నిరుపేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తారు కావున, వారి చదువుతోపాటు, వసతి గృహాలలో ఆరోగ్య వాతావరణం కల్పించాలని సూచించారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థుల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థుల ఉత్తీర్ణతకు తోడ్పాటు అందించాలని వెల్లడించారు. విద్యార్థులు రాత్రి సమయంలో బయటికి వెళ్లకుండా చూసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల తహసీల్దార్ వై. వెంకటేష్, బషీరాబాద్ మండల అభివృద్ధి అధికారి గాలి. యాదయ్య, సహాయ సంక్షేమ అధికారి వీరానందం, భీమ్ రాజ్, ఎస్సీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి రాజేశ్వర్, ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిణి రాధిక, బీసీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిణి స్వప్న, తదితర తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణం పోసే డాక్టర్లకు.. సమాజంలో రక్షణ కరువైంది




**వికారాబాద్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** కోల్ కత్తలోని ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యురాలిని గత నాలుగు రోజుల క్రితం కిరాతక హంతకుడు, అతికిరాతకంగా చంపిన సందర్భంగా దేశంలో నిరసన జ్వాలలు ఇప్పటికీ రగులుతున్నాయి. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కలకత్తా రాష్ట్రంలోని ఆర్. జి. ఆర్ వైద్య విద్య కళాశాల ఛాతి వైద్య విభాగంలోని సెమినార్ గదిలో జరిగిన అమానవీయ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. విధులు నిర్వహిస్తున్న ప్రదేశంలో మహిళా డాక్టర్లకు పటిష్టమైన భద్రత లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సహచర మానవుని పట్ల మానవత్వం లేకపోవడం, పశువుల ప్రవర్తించడం, లేడీ డాక్టర్ పట్ల సానుభూతి లేకపోవడం ఈ హత్యకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రాణం పోసే డాక్టర్లకు, సమాజంలో రక్షణ కరువైంది. ప్రభుత్వం మహిళల పట్ల, మహిళా ఉద్యోగస్తుల పట్ల పటిష్టమైన భద్రత కల్పించాలని కోరారు. మహిళా వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న వరుణ్ తేజ్ దంపతులు



**తిరుమల, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** వీఐపీ విరామ సమయంలో హీరో వరుణ్ తేజ్, లావణ్య కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, టిటిడి అధికారులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయం వెలుపల హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ పెళ్లి అయినా తర్వాత మొదటిసారి శ్రీవాని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.శ్రీవారి దర్శనం బాగా జరిగిందని తెలిపారు.

## వసతి గృహాలను పరిశీలించిన కార్యదర్శి



**తిరుపతి, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** స్థానిక మంగళం ఆర్టిఓ ఆఫీస్ వద్దనున్న ప్రభుత్వ బాలుర వసతి గృహన్ని మహిళా సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్యకుమారి బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెకు ఉద్యోగ సిబ్బంది బాలురు స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్యకుమారి మాట్లాడుతూ వృత్తి శిక్షణలో నైపుణ్యాన్ని పెంచుకొని, సమాజం లో మంచి పౌరులుగా బాలురు మెలగాలని కోరారు. అలాగే సిబ్బంది బాలల పట్ల సహాయంతో మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు షణ్ముఖరావు త్రినాధరావు మోహన్ బాబు, సుదర్శన్ లక్ష్మీపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత నగరంగా తిరుపతి

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




**తిరుపతి, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పద్మావతి వసతిగృహంలో ఎన్ టి సిపి (సిఓ,టి పిఏ) పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పొగాకు వాడడం వల్ల పలువురు క్యాన్సర్ బారిన పడతారన్నారు. పొగాకు రహిత నగరంగా తిరుపతిని తీర్చి దిద్దుదాం అని అన్నారు. తిరుపతి డి ఎం హెచ్ ఓ, డాక్టర్ శ్రీహరి. నిసీది ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్,నిత్య పద్మావతి ఇతర ప్రోగ్రాం ఆఫీసర్లు ఏ ఎన్ యం యస్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యం స్వాధీనం

**ఉప్పల్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ పారిశ్రామిక వాడ ప్రాంతం సమీపంలోని రామంతాపూర్ అజంతా హోటల్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఎస్ఐ నరేందర్ బిసి-2 సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వాహన సన్మానస్పదంగా వస్తుండగా దానిని తనిఖీ చేయగా వాహనంలో 54 బస్తాలు (24 బస్తాల పీడీఎఫ్ బియ్యం, 30 బస్తాల గోధుమల) పట్టుకున్నారు. ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం రెహమాన్ అనే వ్యక్తి రామంతపూర్‌లో ఒక రూమ్ అద్దెకు తీసుకోని తక్కువ సమయంలోఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతోనే పీడీఎస్ బియ్యం, గోధుమలను పేద ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి కెసిఆర్ నగర్ నుంచి అశోక్ లేలాండ్ వాహనంలో రెహమాన్ దగ్గర పనిచేస్తున్న రౌషన్ కుమార్(19), మున్ని ముఖియా(42), మాద్రి ముకియ(40), చుడాన్ ముకియ(50)ఈ నలుగురు వ్యక్తుల ద్వారా అబ్దుల్లాపూర్ మెట్ పౌల్ట్రీఫారం శివార్లలోకి తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుంచి నుంచి 24 బస్తాల పీడీఎస్ బియ్యం, 30 బస్తాల గోధుమలు, అశోక్ లేలాండ్ వాహనం, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



## ఎర్రకుంటను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఎర్రకుంట చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్ప్రింగ్ వాలి కాలనీలో పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారించాలని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విదంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వ్యవహరించకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ అన్నారు.

## పాకాల కోర్టు భవనం ప్రారంభించిన జిల్లా జడ్జి



**చంద్రగిరి, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పట్టణంలో పాకాల సివిల్ జడ్జి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ భవనము జిల్లా జడ్జి భీమేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, అడిషనల్ ఎస్పి వెంకటరావ్ లు విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, హిందువులు, క్రైస్తవులు,ముస్లింలు కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పాకాల కోర్టు భవనము ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులు ధీరజ్ సింగ్ ఠాగూర్,రావ్ రఘునందన్ రావు ప్రారంభించారు. అనంతరం కోర్టు కార్యక్రమాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పాకాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నెల్లేపల్లి మధుసూదన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ బి.చిన్నరెడ్డప్ప నాయుడు,సెక్రటరీ జె.ఎం.గౌరీ శంకర్ రాజు,మాజీ ప్రెసిడెంట్ లు డి.సుబ్రహ్మణ్యం రెడ్డి,జి.గురుస్వామి నాయుడు,న్యాయవాదులు ఎస్.ఎస్.ఎం సలీం,జి.చంద్రమోహన్,ఎన్.ప్రవీణ్ ప్రకాష్,జె.చలపతి రాజు,కోర్టు సిబ్బంది మధుసూదన్ మీనా,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లో మైనింగ్ అధికారుల నాటకం





**శ్రీకాళహస్తి, ఆగస్టు 14(నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో బుధవారం మైనింగ్ శాఖ అధికారులు తీరు పైన పటారం లోన లొటారం అన్న చందంగా ఉందని మైనింగ్ శాఖ అధికారులు తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తొట్టంబేడు మండలంలోని ఇరుపాక్షపురం పెన్నలపాడు ఇసుకరీచ్ వద్ద మైనింగ్ శాఖ అధికారులు హడావిడిగా వచ్చి, వెళ్లేటప్పుడు హడావిడి లేకుండా ప్రశాంతంగా వెళుతూ వందల సంఖ్యలో ఇసుకను సరఫరా చేస్తున్న బండ్లలో పేరుకే ఏడు ట్రాక్టర్లను సీజ్ చేసి సెబ్ అధికారులకు అప్పగించి చేతులు తడుపుకొని వెళ్లిపోయారనీ రీచ్ లో ఉన్న పలువురు చెబుతున్నారు. మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించారు. కాగా మామూలు మత్తులో తూలుతున్న అధికారులు ట్రాక్టర్లను ట్రాక్టర్లను సాయంత్రానికి విడిచిపెట్టారని మైనింగ్ శాఖ అధికారుల తీరుపై విరుచుకుపడుతున్న స్థానికులు.

## మేం చేతగాని వాళ్ళం కాదు

**వైకాపా మూకలు పద్ధతి మార్చుకోవాలి**

**హత్యలతో టిడిపిని బెదరించలేరు**

**శ్రీనివాసులు హత్యపై ఘాటుగా స్పందించిన లోకేశ్**

**అమరావతి, ఆగస్ట్ 14(నిఘా న్యూస్):** కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హెూసూరులో తెదేపా నేత, మాజీ మాజీ సర్పంచి వాకిటి శ్రీనివాసులును వైకాపా మూకలు దారుణంగా హత్య చేశాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఎన్నికల్లో తెదేపా తరఫున కీలకంగా పనిచేశాడనే కక్షతో శ్రీనివాసులు కళ్లలో కారం కొట్టి కిరాతకంగా హతమార్చారని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో తిరస్కరణకు గురైన జగన్ అండ్ కో తమ పాత పంథాను మార్చుకోకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం శ్రేణుల సహనాన్ని చేతగానితనంగా భావించకూడదన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై ప్రజా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. వైకాపా మూకల చేతిలో బల్కైన శ్రీనివాసులు కుటుంబానికి తెదేపా అండగా నిలుస్తుందని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. తెదేపా నేత శ్రీనివాసులు హత్యను పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఖండిరచారు. హెూసూరులో తెదేపాకు భారీ మెజారిటీ రావడంలో శ్రీనివాసులుది కీలకపాత్ర అని పేర్కొన్నారు. హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.

# హిందూ ధర్మాన్ని... విచ్ఛినం చేస్తున్న కమ్యూనిస్టులు





- కులాల వారిగా విభజించి హిందూ ధర్మాన్ని నాశనం చేస్తున్న రాజకీయ నేతలు
- బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఆగ్రహం
- షాద్ నగర్‌లో భారీ ర్యాలీ, ప్రభుత్వానికి వినతిపత్రం

**షాద్‌నగర్, ఆగస్టు 14(నిఘా న్యూస్):** ప్రపంచం లోని 52మైనార్టీ దేశాలలో ఎక్కడా లేని కమ్యూనిస్టులు కేవలం భారతదేశంలో ఉంటూ, హిందూ ధర్మాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల క్షేత్ర ప్రముఖ్ బండారు రమేష్ తీవ్రంగా విమర్శించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానవీయ ఘటనలపై విశ్వహిందూ పరిషత్ స్పందించింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా ఆందోళన నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా భారతీయ జనతా పార్టీ, హిందు వాహిని, బజరంగ్ దళ్, ఏబీవీపీ తదితర విభాగాల నాయకులు, ప్రజలు సైతం స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు రమేష్, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, చెట్ల వెంకటేష్ తదితర నేతలు ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించారు. అనంతరం మీడియాతో రెండు తెలుగు రాష్ట్రాల విశ్వహిందూ పరిషత్ క్షేత్ర ప్రముఖ్ బండారు రమేష్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని నాశనం చేసేందుకు కొన్ని దేశాలు నిధులను కూడా సమకూర్చుతున్నాయని ఆరోపణలు చేశారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు హిందూ ధర్మాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇందులో భాగంగా కమ్యూనిస్టులు చైనా, రష్యా దేశాలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మైనార్టీ దేశాలలో ఎక్కడ కమ్యూనిజం లేదని కేవలం భారత దేశంలో కమ్యూనిస్టులు ఉంటూ దేశంలో హిందూ వాదాన్ని అణచివేసే విధంగా కుట్ర పన్నుతున్నారని, వారిని స్వదేశీ దుర్మార్గులుగా బండారు రమేష్ అభివర్ణించారు. ఇంట్లో ఉన్న గడప దాటిన హిందూ ధర్మాన్ని రక్షించు కునేందుకు ఎకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోకపోతే ప్రమాదం పొంచి ఉందని బండారు రమేష్ హెచ్చరించారు.

ప్రపంచంలోని ఇస్లామిక్ తీవ్రవాదులరా ఖబర్దార్ మీ ఆటలు ఇక చెల్లవు అంటూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. బంగ్లాదేశ్ పాకిస్తాన్ దేశాలకు స్వేచ్ఛ జీవితాలను ప్రసాదించిన హిందువులపై కత్తిగట్టిన ఇస్లామిక్ తీవ్రవాదుల చర్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. బంగ్లాదేశ్ ఘటనపై ముస్లిం సంస్థలు ప్రజలు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో 20 శాతం ఉన్న ముస్లింలు ఈ దారుణాలను ఖండించాలని సూచించారు. తాము హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ, ఇతర మతాలను ఎంతో గౌరవిస్తున్నామని మరి మనలాంటి వారిపై విదేశాల్లో ఎందుకు దాడులు జరుగుతున్నాయని శ్రీవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. బంగ్లాదేశ్ ఘటనలపై ప్రపంచ వ్యాప్తంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

### దుర్మార్గమైన చర్య : అందే బాబయ్య

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు దుర్మార్గమైన చర్యలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య విమర్శించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా జరుగుతున్న బంగ్లాదేశ్ లో దాడుల పర్వం పై హిందూ లోకం ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కనీసం పాపబీతి కూడా లేకుండా మహిళలపై, చిన్న పిల్లలపై దారుణాలు చూస్తుంటే బాధ కలుగుతుందని అన్నారు. ఇలాంటి దాడులను అడ్డుకోకపోతే దేశంలో కూడా ఇలాంటి పరిస్థితులు వచ్చే అవకాశాలు ఉంటాయని ముక్తకంఠంతో ఇలాంటి దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెట్ల వెంకటేష్ మల్చాల మురళి వంశీ భూషణ్ మఠం రిషికేష్ పుట్నాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ముందు టీఎన్జీవోలు డిమాండ్లు

**తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై పలు తీర్మానాల ఆమోదం**

**ముగిసిన రెండు రోజుల కేంద్ర కార్యవర్గ సమావేశం**




**హైదరాబాద్, ఆగస్టు 14 (నిఘా న్యూస్):** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షులు కామ్రేడ్ సుభాష్ లాంబాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కుమార్ జి అధ్యక్షతన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ బుధవారం టిఎన్జీవో కేంద్ర సంఘ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సమక్షంలో ముగిశాయి. తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి. పెండింగ్ ఉన్న నాలుగవ డిఏ ను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నిధులతో హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, తద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందడానికి ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీ చెయ్యాలని, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ లైబ్రరీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 ద్వారా జీతభత్యాలు చెల్లించాలని విజ్ఞప్తి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని విజ్ఞప్తి. ఉద్యోగుల పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. మునుపటి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవరించడం ద్వారా హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు ఇంటి స్థలాల కేటాయింపు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల ఫిర్యాదులను పరిష్కరించడానికి సమర్థవంతమైన వేదికలను అందించడానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ల పునర్నిర్మాణం. పింఛనుదారుల ఫిర్యాదులు అవసరాలను నిర్వహించడానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగులకు ఉపశమనం కలిగించేందుకు ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 10 లక్షల వరకు పెంచాలని తీర్మానం చేశారు. టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ హుస్సేనీ ప్రతిపాదించిన తీర్మానాన్ని జాతీయ కార్యవర్గ మండలి ఆమోదించింది.

# దత్తత పేరుతో... మనవడిని అమ్మేసిన నాయనమ్మ




**ఖమ్మం, ఆగస్టు 14(నిఘా న్యూస్):** దత్తత పేరుతో ఒక నాయనమ్మ తన మనవడినే మరొకరికి విక్రయించిన ఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. బాబు తల్లి పోలీసులను ఆశ్రయించడంతో అసలు బండారం బట్టబయలైంది. ఖమ్మం నగరం వన్ టౌన్ ప్రాంతానికి చెందిన స్వప్నకి 2021లో ఖమ్మం నగరానికే చెందిన సాయితో వివాహం జరిగింది.సాయి ఓ ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం చేసేవాడు.అనంతరం వారికి ఒక బాబు జన్మించాడు.కాగా బాబు పుట్టిన నెల రోజులకే తండ్రి సాయి దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.దీంతో స్వప్న తన కొడుకును అల్లారు ముద్దుగా పెంచుకుంటుంది.అయితే తన కొడుకు గుర్తుగా ఉన్న మనవడిని తనకు ఇవ్వాలంటూ నాయనమ్మ స్వప్నపై ఒత్తిడి తెచ్చింది. కొంతకాలం తర్వాత దత్తత పేరుతో వేరొకరికి ఇచ్చేందుకు సైతం నాయనమ్మ సిద్ధపడింది. దీంతో ఖమ్మం నగరానికి చెందిన ఒక మహిళా కార్పొరేటర్ భర్త శేషగిరి అనే రాజకీయ నాయకుడు సైతం రంగంలోకి దిగాడు.రూ.5 లక్షలకు విక్రయం అత్త రమాదేవితో పాటు కార్పొరేటర్ భర్త శేషగిరి కలిసి స్వప్నను ఏమార్చారు.బాబును వేరొకరికి దత్తత ఇచ్చేస్తే మరో పెల్లి చేసుకోవచ్చని నమ్మబలికారు.దత్తత పేరుతో బాబును నెల రోజుల కిందట నాయనమ్మ తీసుకెళ్లింది.కార్పొరేటర్ భర్త సహాయంతో గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాద్ కు తరలించారు.అనుమానం వచ్చిన తల్లి కార్పొరేటర్ భర్త శేషగిరి వద్దకు వెళ్లి ఆరా తీసింది.తన కొడుకు ఎక్కడ ఉన్నదీ చెప్పాలని నిలదీసింది.అయినా అతని వద్ద నుంచి సరైన సమాధానం రాక పోవడంతో ఆమె అనుమానం బలపడింది.ఇక లాభం లేదని భావించి బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించింది.ఇక రంగంలోకి దిగిన పోలీసులు అత్త రమాదేవికి ఫోన్ చేసి బాబును ఖమ్మం రప్పించారు.పోలీసులు విచారించగా 21 నెలల వయసున్న యశ్వంత్ ను రూ. 5 లక్షలకు హైదరాబాద్ కు చెందిన వ్యక్తులకు విక్రయించినట్లు విచారణలో తేలింది.బాబును స్వాధీనం చేసుకున్న పోలీసులు తల్లి స్వప్నకు ఇచ్చారు.డబ్బులకు ఆశ పడి కన్న కొడుకు పేగు బంధాన్నే విక్రయించాలని చూసిన నాయనమ్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాజంలో మానవ సంబంధాలు మంటగలుస్తున్న తరుణంలో ఖమ్మం నగరంలో చోటు చేసుకున్న ఈ అమానవీయ ఘటన సంచలనం కలిగించింది.

# బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై బూతుల వర్షం





- ఆగ్రహించిన మున్సిపల్ కమిషనర్
- అక్రమ నిర్మాణం కూల్చివేత

**మేడిపల్లి, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** అనుమతి లేని నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదుతో నిర్మాణ స్థలం వద్ద వెళ్ళి అనుమతి పత్రాలను అడిగినందుకు కార్పొరేషన్ సిబ్బందిపై పరుష పదజాలంతో బూతులు తిట్టిన సంఘటన బోడుప్పల్ కార్పొరేషన్ పరిదిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి 1వ డివిజన్ ప్రి విలేజ్ రోడ్డు నెంబరు 5 లో నూతనంగా చేపట్టిన నిర్మాణంపై ఫిర్యాదులు రావడంతో బోడుప్పల్ కమీషనర్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని సదరు నిర్మాణం దగ్గరకు వెళ్ళి అనుమతి వివరాలను కనుక్కమని చెప్పడంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీకాంత్ సదరు నిర్మాణం వద్దకు వెళ్ళి అనుమతి కాపీ ఇవ్వాలని కోరగా సదరు నిర్మాణ దారుడు పత్రికలో రాయలేని భాషను ఉపయోగించాడు. దీంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది జరిగిన విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళాడు. వెంటనే నిర్మాణాన్ని కూల్చివేయాలని సిబ్బందిని పురమాయించాడు. దీంతో అక్మ నిర్మాణాన్ని కూల్చివేశారు.

**నిర్మాణదారుడిపై చర్యలు: మున్సిపల్ కమీషనర్**

టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై ఇంటి నిర్మాణ దారుడు పరుష పదజాలంతో దూషించిన అంశంపై కమీషనర్ రామలింగంను వివరణ కోరగా రోజు వారి విధుల్లో భాగంగానే సదరు నిర్మాణంపై ఫిర్యాదు రావడంతో సిబ్బందిని నిర్మాణం జరుగుతున్న స్థలం వద్దకు వెళ్ళి అనుమతులు పరిశీలించాలని అదేశించామని అయితే టౌన్ ప్లానింగ్ సిబ్బంది వెళ్ళి అనుమతి కాపీ అడగ్గా సదరు నిర్మాణం దారుడు కార్పొరేషన్ సిబ్బందిని నానా బూతులు తిట్టిన విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. వెంటనే కూల్చి వేయాలని అదేశించామని తెలిపారు. నిర్మాణదారునిపై శాఖపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.కార్పోరేషన్ పరిధిలో అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తప్పకుండా ఉంటాయని, ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకొని నిర్మాణాలు చెప్పటాలని తెలిపారు.

## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

**ఇస్రో సైంటిస్టులకు అవార్డుల ప్రధానం**



**ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్ట్ 14 (నిఘా న్యూస్):** ఇస్రో ఏర్పాటులో భారతీయ అంతరిక్ష పితామహుడు డా.విక్రమ్ సారాభాయ్ ఇస్రో కీలకపాత్ర వహించారని మాజీ వైస్ ఛాన్సిలర్ డా.ఎ.అశోక్ ఐఏఎస్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఓయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా కేరళలోని త్రివేంద్రంలోని ఇస్రో శాస్త్రవేత్తలు డా.బి.ప్రదీప్ కుమార్, డా.పి.శ్రీలతతో పాటు ఓయూ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ప్రొ.సి.చంద్రశేఖర్, ప్రొ.పి.నవీన్ కుమార్ లకు డా.విక్రమ్ సారాభాయ్ మెమోరియల్ అవార్డు–2024ను తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది గద్దగూటి ఎట్టయ్య అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రొ.డి.రామకృష్ణ కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.పి.చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు.

## మెట్రో స్టేషన్లో ఫ్రీ పార్కింగ్ ఎత్తివేత

- వాహనాలు దొంగతనం జరిగితే బాధ్యత తీసుకోదంట
- భారీగా పెంచిన పార్కింగ్ ఫీజులపై ప్రయాణికుల ఆందోళన



**ఉప్పల్, ఆగస్టు 14(నిఘా న్యూస్):** ఉప్పల్ –నాగోల్ మెట్రో స్టేషన్ పార్కింగ్ స్థలంలో మంగళవారం వరకు ఉచితంగా ప్రయాణికులు వాహనాలను పార్కింగ్ చేసేవారు. బుధవారం నుంచి ఛార్జీలు అమల్లోకి వచ్చాయి. బైక్లు మినిమం 2 గంటల వరకు నిలిపి ఉంచితే రూ.10, 8 గంటల వరకు రూ.25, 12 గంటల వరకు నిలిపితే రూ.40 చొప్పున చెల్లించాలి కారు పార్కింగ్ ధరలు వీటికంటే మూడింతలు ఎక్కువగా నిర్ణయించారు. దీనిపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మాకు ఫ్రీ పార్కింగ్ ఇవ్వాలని మెట్రో ప్రయాణికులు, మెట్రో సిబ్బంది తో వాగ్వివాదానికి దిగారు.అధికంగా టికెట్స్ రేటు పెంచి, ఇప్పుడు పార్కింగ్ కూడా డబ్బులు వసూలు చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ పార్కింగ్ ఇవ్వాలని మెట్రో ప్రయాణికుల డిమాండ్ చేశారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com